జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం । 1 । మార్చి । 2026 । పేజీలు: 13




దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రధాని మోదీ లక్ష్యం
మేయర్ కొలగాని శ్రీనివాస్

6




10

# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు
- ప్రజలకు సాంకేతికత చేరువ చేయడం ద్వారా ట్రిలియన్ డాలర్ ఎకానమి గా తెలంగాణ ఎదుగుతుంది
- ఇన్నోవేషన్ ఎక్స్‌పోలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు.



వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి

## కళ్యాణ వైభోగం

- భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ
- కోనేరు నిర్మాణంకు 5 లక్షల విరాళం
- ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ
- ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి

9





## ప్రాంగణ నియామకాల్లో నాచుపల్లి జేఎన్టీయూ విద్యార్థుల సత్తా

కొడిమ్యాల, ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో సత్తా చాటారు. హైదరాబాద్ జేఎన్టీయూ యూనివర్సిటీలో నిర్వహించిన నియామకాల్లో 13 మంది విద్యార్థులు ప్రముఖ సంస్థ జ్ఞతీశ్రీూ లో ఎంపికయ్యారు. వారిలో ఈఈఈ విభాగానికి చెందిన 12 మంది, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఒకరు ఉన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.5.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వేతనం లభించనుంది. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి డా. బి. సతీష్ కుమార్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నర్సింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంగణ నియామకాలు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

2

జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ "వందన్"

## మల్లాపూర్ లో పౌర హక్కుల చట్టాల గురించి అవగాహన సదస్సు



మల్లాపూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి )

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి , అశోక్, జల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విటల్ చంద్ర రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ క్లైలాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి వివక్షత లేకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ అందరం ముందుకు పోవాలని సూచించారు అంతేకాకుండా గ్రామంలో షెడ్యూల్ కులాల వారికి ఎలాంటి అవమానకరమైన సంఘటనలు కులా వివక్షతకు సంబంధించిన ఘటనలు ఉంటే మాకు తెలుపవలెనని సూచించారు ఈ కార్యక్రమంలో సహకరించిన మూడవ వార్డు మెంబర్ కాశవత్తుల లక్ష్మి గంగారెడ్డి మరియు అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పులేరి రాము ఎర్ర రాజు మాట్ల సోమయ్య నల్ల రాజేశ్వర్ బది నపల్లి ప్రేమ్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ మ్యాకల సతీష్ రామ సాయికుమార్ డాక్టర్ రాకేష్ మకిలి రాకేష్ మాట్ల ఆకాష్ శేఖర్ అశోక్ ఎర్ర మోహన్ రాజ్ ఉయ్యాల లక్ష్మణ్ మరియు వార్డ్ మెంబర్లు కుల సభ్యులు పాల్గొన్నారు.

## వరిలో చీడపీడల నివారణపై అవగాహన



కొడిమ్యాల,ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి):

మండలంలోని పూడూరు గ్రామంలో రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంటలో చీడపీడల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. కోఆర్డినేటర్ డా. హరికృష్ణ వరి పంటలో సల్ఫైడ్ ఇంజురీ, చౌడు నేలల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డా. రాజేంద్ర ప్రసాద్ అగ్గి తెగులు, మోగి పురుగు, సూడిదోమ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి ఇతర ఆరుతడి పంటలు, ఆయిల్ పామ్ సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు. పీఆర్‌ఏ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విద్యార్థులు గ్రామ పటాన్ని రూపొందించి వివరించారు. తహసీల్దార్ కిరణ్ కుమార్, ఏఈఓ రాజేష్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



రాయికల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

ఇటీవల ఉదయం వాకింగ్ చేస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి సర్వయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ ,నాయకులు తంగేళ్ల రమేష్,కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్, బొంగోని భూమా గౌడ్, కడకుంట్ల నరేష్, మున్ను, కొత్తపెల్లి గోపాల్, పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి, బత్తిని నాగరాజు, కాశవేణి రాజేష్,షాకీర్,మండ రమేష్, రాజీవ్, శివ, రాజారెడ్డి, హరీష్, సుదీం పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం పై నీలి నీడలు

ఎండపల్లి,ఫిబ్రవరి 25,(ప్రజా జ్యోతి,)



మండలంలోని ఉండేడ గ్రామంలో శనివారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవానికి కదలకు సమాచారం చేరవేయడంలో అధికారుల మధ్య సమన్వయ సమాచార లోపంతో ఆశించిన స్థాయిలో పౌరులు హాజరు కాక ప్రజల నుండి స్పందన కరవైంది ,ప్రతి నెల చివరి రోజు జరిగే పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా, ఉండేడ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ప్రజలకు, కుల సంఘ నాయకులకు సమాచారం లేదని ఎలాంటి సమాచారం లేకుండా పౌర హక్కుల దినోత్సవం ఎలా నిర్వహిస్తారని కుల సంక్షేమ సంఘ నాయకులు,గ్రామ ప్రజలు ఆరోపించారు,ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ కార్యాలయం నుండి హాజరైన రెవెన్యూ పరిశీలకులు అన్వేష్ మాట్లాడుతూ,పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం గ్రామంలోని ప్రజా ప్రతినిధులకు అలాగే నాయకులకు సమాచారం గ్రామ ప్రజలకు తెలియ జేయాలని గ్రామపంచాయతీ అధికారులకు చెప్పామని,వారు, గ్రామంలోని ప్రజలకు సమాచారం ఇవ్వలేకపోయారు. సమాచారం చేరవేయక పోవడం వల్లనే గ్రామ ప్రజలు, కుల సంక్షేమ సంఘాల నాయకుల నుండి స్పందన రాలేదని,ఈ కార్యక్రమాన్ని తిరిగి వచ్చే నెలలో మరొకసారి ఉండేడ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని ,మరోసారి గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కుల సంఘ నాయకులు హాజరు కావాలని ,పౌర హక్కుల దినోత్సవం విజయవంతం చేయాలని,అలాగే వారి సమస్యలు వారి హక్కులు ఎవరైనా భంగం కలిగిస్తే,మా దృష్టికి తీసుకురావాలని, కోరారు,అలాగే ఎండపల్లి సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి అప్సర్ మాట్లాడుతూ మనకు అందుబాటులో ఎండ పల్లి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతిగృహం ఉన్నది, ఎవరైనా విద్యార్థులు చదువుకునే వారు ఉంటే వారికి సహకరించే విధంగా ప్రయత్నం చేస్తానని వారు తెలిపారు,అలాగే పోలీస్ కానిస్టేబుల్ లు మాట్లాడుతూ మీ హక్కులకు ఎవరైనా భంగం కలిగిం చే విధంగా మిమ్మల్ని ఇబ్బంది పెడితే మా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు,100 కు కాల్ చేసిన మేము అందుబాటులో ఉంటామని వారు తెలియ జేశారు. ఆర్ ఐ అన్వేష్, సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి మహ్మద్ అఫ్సర్ ,జిపిఓ సుజాత, పోలీస్ కానిస్టేబుళ్లు వెంకటేష్ శేఖర్ ఉపసర్పంచ్ పోతూ రవి , పంచాయతీ కార్యదర్శి మారుతి,వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్, పశు వైద్య సిబ్బంది నవీన్,ఆశా కార్యకర్త, పాల్గొన్నారు, కాగా పౌర హక్కుల దినోత్సవం లో అవగాహన కల్పించాల్సిన మండల స్థాయి పలు శాఖల సిబ్బంది అయిన గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పంచా యతీ రాజ్ ఏఈ విద్యుత్ శాఖ, ఏఈ, పలు శాఖల అధికారులు హాజరు కాకపో వడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి,

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

ఎండపల్లి,ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి)



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో శనివారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చంద్రశేఖర వెంకట రామన్ 1928 ప్రతిపాదించిన రామన్ ఎఫెక్ట్ తద్వారా ఏర్పడిన ఆవిష్కరణలు,నోబెల్ బహుమతి సాధించి భారతదేశ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టిన సందర్భంగా భారత ప్రభుత్వం ప్రతి ఏటా ఫిబ్రవరి 28 తేదీనీ జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందని మానవ జీవితంలో ఏర్పడే ఎలాంటి సవాళ్ళకైన సమాధానం,ప్రపంచ అభివృద్ధికి ఊతం ఇచ్చేది కేవలం సైన్స్ మాత్రమేనని విద్యార్థులకు వివరించి భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంతో ఉపాధ్యాయులు రమాదేవి,మాలతి,ప్రశాంత్, నరేష్ కుమార్,క్రిష్ణారెడ్డి,శ్రీలత విద్యార్థులు, పాల్గొన్నారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ "వందన్"

కరీంనగర్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)



స్థానిక వావిలాలపల్లిలోని మైదానంలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ వార్షికోత్సవ వేడుకలు "వందన్" పేరిట అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూహెచ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాస్, చొప్పదండి పురపాలక సంఘం చైర్ పర్సన్ వద్దూరి సరిత శ్రీనివాస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను విశ్లేషణాత్మకంగా సాధన చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ వహించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతదేశం సాంకేతిక రంగంలో వేగంగా అభివృద్ధి సాధిస్తున్నదని, విద్యార్థులు ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించుకొని పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు అవలంబిస్తున్న విద్యా విధానాలు ప్రశంసనీయమని, తెలంగాణ విద్యారంగంలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అతిథులు అభినందించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. సంస్థ చారిత్రాత్మక విజయాలకు తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా "రాను ముంబాయికి రాను", "మన తెలంగాణ రాష్ట్రం -- మన బోనాలు మన పండుగ", "సువ్వి సువ్వి సువ్వాలమ్మ", "అవురా అమ్మకచెల్ల", "చక్ దే ఇండియా" తదితర నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.60 వేల కోట్లు కేటాయించాలి

## శీలం స్వామి డిమాండ్



**ముస్తాబాద్, ఫిబ్రవరి 28: ( ప్రజా జ్యోతి):** రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.60 వేల కోట్లు కేటాయించి, బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి డిమాండ్ చేశారు. ఈరోజు ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అందులో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ప్రతి ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించి ఐదు సంవత్సరాల్లో మొత్తం రూ.1 లక్ష కోట్ల నిధులు బీసీల అభివృద్ధికి వినియోగిస్తామని ప్రకటించిందని అన్నారు. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరం బడ్జెట్‌లో రూ.9 వేల కోట్లు మాత్రమే కేటాయించి అందులో సుమారు రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, తదుపరి సంవత్సరం రూ.11 వేల కోట్లు కేటాయించినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలంటే, బీసీలకు బాకీగా ఉన్న నిధులను కలుపుకొని ఈసారి బడ్జెట్‌లో రూ.60 వేల కోట్లు కేటాయించాలని, కేటాయింపులు కేవలం అంకెలకే పరిమితం కాకుండా బీసీ జనాభా (సుమారు 60 శాతం) అభివృద్ధి, సంక్షేమం కోసం పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగి ఉంటే, హామీ ఇచ్చినట్లుగా బడ్జెట్ కేటాయింపులు చేసి బీసీ స్టడీ సర్కిల్స్, కొత్త బీసీ గురుకులాలు, ప్రత్యేక బీసీ పాఠశాలలు, బీసీ కులవృత్తుల కార్పొరేషన్లు, కులవృత్తుల పథకాలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అదేవిధంగా పల్లెలు, పట్టణాల్లో బీసీ ఐక్యత భవనాల నిర్మాణం చేపట్టి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. లేనిపక్షంలో బీసీ మేధావులు, నిరుద్యోగులు, కార్మికులు, రైతులు కలిసి ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు జాల బిక్షపతి, పుల్లూరి రవి, బద్ధ వెంకటి, మోతె నర్సింలు, బద్ధ నాంపెల్లి, నీరటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో అమాలి కార్మికుల ఆందోళన

## వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి
## రూ.5,000 పెన్షన్ ఇవ్వాలి
## ప్రమాద మృతులకు రూ.10 లక్షలు చెల్లించాలి



**ముస్తాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో అమాలి (హమాలీ) కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించారు. అమాలి కార్మికులకు ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేస్తే కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎగమాటి ఎల్లారెడ్డి, (సి ఐ టి యు )నాయకుడు ఎలిగంటి రాజశేఖర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి, ముస్తాబాద్ మండల అమాలి కార్మికుల అధ్యక్షుడు నరేష్, రమేష్, చినుగురు దేవయ్య, యాదగిరి, నరసింహులు, సంజీవ్, ఎడ్ల రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ అమాలి కార్మికులు చెమటోడ్చి కష్టపడి పనిచేసే వర్గమని, వారికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి అమాలి కార్మికునికి నెలకు రూ.5,000 పెన్షన్ అందించాలన్నారు. ఇల్లు లేని నిరుపేద కార్మికులకు గృహ సదుపాయం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అమాలి కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారికి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

# గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో విజ్ఞాన దినోత్సవ వేడుకలు

## సైన్స్ ఫేర్‌లో విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ఆకట్టింపు



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ప్రభావం" ఆవిష్కరణ స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలకు వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా గాయత్రి ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజని దేవి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌లు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సైన్స్ ఫేర్‌ను ప్రారంభించారు. సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పలు వినూత్న నమూనాలను ప్రదర్శించారు. ఆర్గానిక్ ఫార్మింగ్ ద్వారా రసాయన ఎరువుల దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలను వివరించగా, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నమూనా ద్వారా వర్షపు నీటి సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఉప్పునీటితో బల్బ్ వెలిగించడం ద్వారా విద్యుత్ సూత్రాలను ప్రదర్శించడంతో పాటు నీటి వృథాను నివారించే వాటర్ ఓవర్‌ఫ్లో అలారం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సెల్ టవర్, మొబైల్ నెట్‌వర్క్ వ్యవస్థ పనితీరు, రివర్ ఫ్లడ్ డిటెక్టర్ ద్వారా వరదలను ముందస్తుగా గుర్తించే విధానాలను విద్యార్థులు సమర్థంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విజ్ఞానాన్ని అభ్యసించడం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.

# సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

## సాలే పల్లె ఎంపీపీ ఎస్ పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టులతో ఆకట్టుకున్న చిన్నారులు



**ఎన్టిపిసి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి స్థానిక సాలేపల్లె ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహభరితంగా సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగరాజు మాట్లాడుతూ భారత ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ప్రపంచవ్యాప్తంగా గొప్ప గుర్తింపు పొందిన రోజును స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాస్త్ర విజ్ఞానం మన జీవిత అభివృద్ధికి కీలకమని, విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు రూపొందిం చిన ప్రాజెక్టులు, వాటి వివరణలో చూపిన ప్రతిభ ప్రశంసనీయమని పేర్కొంటూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రమీల, ప్రీ-ప్రైమరీ టీచర్ దీపిక, ఆయా రాజేశ్వరి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ మండలంలోని రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ అంశాలపై సుమారు 400 ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు శాస్త్రీయ ఆలోచన అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధి కారి నిమ్మల రాజిరెడ్డి, ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ విజయ్ మరియు వార్డు సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథులు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించి, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణాధికారి నరేష్, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయు రాలు అపర్ణ, పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఆంగ్ల భాష పరీక్షకు మొత్తం 4,748 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4,668 మంది పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. 80 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 98 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన కేంద్రాధికారులు, పర్యవేక్షకులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యాశాఖ అధికారులకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

### సర్పంచ్ గాధగోని సాగర్ ఆధ్వర్యంలో



**తంగళ్ళపల్లి , ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

మెడికవర్ హాస్పిటల్స్ కరీంనగర్‌వారిచే మండేపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామంలోని రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 50 మంది వరకు బీపీ,షుగర్,ఈసీజీ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్,ఉప సర్పంచ్ యాస సందీప్,వార్డ్ మెంబర్ తిమ్మానగరం దేవదాస్, రాగిపెల్లి కిష్టారెడ్డి,సద్దా ప్రసాద్,చిలుక విశ్వనాథం, సందిరీ గాల్ రెడ్డి,గోనపెల్లి రామచంద్రం,కార్యదర్శి ముదం ప్రశాంత్ పాల్గొన్నారు.

## మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఈవో నిరంకుశ వైఖరి.




**శంకరపట్నం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొత్తగట్టు గ్రామంలో కుల వృత్తుల పరిరక్షణకై నిరాహార దీక్ష కొత్తగట్టు గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్ట డం జరిగింది కొత్తగట్టు గ్రామ రజక నాయి బ్రాహ్మణ సంఘాల గ్రామ అధ్యక్షులు పైడిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ కొత్తగట్టు మచ్చ గిరేంద్ర స్వామి దేవస్థానం గుట్ట పైకి రావద్దని మీతో మాకు సంబంధం లేదని కార్యనిర్వహణాధికారి కే సుధాకర్ విమర్శలకు గురి చేసినాడని మేము గత తాతలనాటి నుండి పనిచేస్తున్నాం కానీ ఈరోజు ఈ రకంగా కులాలను విమర్శించే మాట్లాడడం సరైంది కాదని వెంటనే ఈవో ను సస్పెండ్ చేయాలని దేవస్థానంలో పనిచేస్తున్న ప్రతి కులస్తులకు పని కల్పించాలని మీడియాతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పైడిపల్లి ప్రవీణ్, మునిగంటి తిరుపతి, పైడిపల్లి కుమారస్వామి, మునిగంటి రాజు, తాడిచర్ల రాజు, తాడిచర్ల సంపత్, తిరుపతి ,కుమార్, గూడెం స్వామి, మునిగంటి సారయ్య, మునిగంటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

ఫిబ్రవరి 28, సర్ సివి రామన్ జన్మదినం పురస్కరించుకొని చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు)లో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్చార్జి హెచ్ఎం జలీల్ మాట్లాడుతూ సైన్స్ కేవలం పాఠ్యపుస్తకాలలో ఉండే విషయం కాదని,అది ప్రశ్నించడాన్ని, పరిశీలించడాన్ని, పరిశోధించడాన్ని నేర్పే జీవన విధానం అని అన్నారు. ఎందుకు, ఏమిటి, ఎలా అనే ప్రశ్నలే సైన్స్ కి మూలం అన్నారు. విద్యార్థులు చిన్నచిన్న ప్రయోగాలు చేయాలని,విజ్ఞాన ప్రదర్శనల్లో పాల్గొనాలని, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు చదవాలని అన్నారు. మన దేశం విజ్ఞాన శక్తిగా ఎదగాలంటే విద్యార్థులు, యువత ముందుకు వచ్చి తమలోని శాస్త్రవేత్తలను మేల్కొలిపితే భవిష్యత్తు భారతం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించి క్విజ్,వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు వీరేందర్, షరీఫ్, హరిత, శ్రీలత, షరీఫ్ పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

### దాగేటి ఉదయ్‌కు శాలువాతో సన్మానం

**ధర్మారం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో సతీష్ టైలర్ షాప్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాగేటి ఉదయ్ నేతృత్వంలో ఘనంగా"టైలర్స్ డే" వేడుకలు జరుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మేరు సంఘం హైట్రిక్ అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికా దేశంలో 1819లో జన్మించిన విలియమ్స్ హో అతి చిన్న వయసులో 1845లో కుట్టు మిషన్ ను రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితం ఇచ్చారు. కానీ ఈ కుట్టు యంత్రాన్ని ఉపయోగించి దర్జీ వృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన మొట్టమొదటి భారతీయుడు జటగిరి శంకర దాసమయ్య పేరు మీద ఇదే రోజున ప్రపంచ దర్జీ కళా దినోత్సవం (టైలర్స్ డే) జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దాగేటి ఉదయ్ మాట్లాడుతూ టైలర్ వృత్తి మీద ఆధారపడి ఎంతో మంది వివిధ కులాలకు చెందిన వారు జీవిస్తున్నారు. ముఖ్యంగా మేరు కులవృత్తిదారులను మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి తెలంగాణ మేరు ఫెడరేషన్ ఇచ్చి ఆదుకొందని అన్నారు. ఈ వృత్తి మీద ఆధారపడుతున్న పేద బలహీన వర్గాలకు ప్రభుత్వం తప్పకుండా అండగా ఉండి మిగతా కులాలకు మాదిరిగానే సంక్షేమ పథకాలు వర్తింప చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం వీరి అభ్యర్థనమేరకు సంఘం భవనానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉదయ్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, కోశాధికారి కందుల సతీష్, ఉపాధ్యక్షులు మామిడిశెట్టి కొండయ్య, కొత్త కొండ నాగేష్, ప్రచార కార్యదర్శి కందుల మల్లేశం, ఉప ప్రచార కార్యదర్శి ఓదెల సంతోష్, ఉప కోశాధికారి ఓదెల రమేష్, కార్యవర్గ సభ్యులు మామిడిశెట్టి తిరుపతి, ఓదెల శ్రీనివాస్, రాపర్తి గంగాధర్, కొట్టూరి శ్రీనివాస్, మామిడిశెట్టి నరేష్,అంజి, మహేష్, పవన్, వంశీ ముఖ్య సలహాదారులు మాజీ అధ్యక్షుడు కీర్తి నర్సయ్య, వ్యవస్థాపకులు మామిడిశెట్టి నాగేష్, సత్తయ్య, కొత్త కొండ కిష్టయ్య, కొట్టూరి వెంకటేశం పాల్గొన్నారు.




## నిరుపేద యువతి వివాహానికి మార్కెట్ చైర్మన్ ఆర్థిక సాయం

**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణం ఆరో వార్డు గాంధీనగర్ లోని జంగ సుప్రియ తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో యువతి వివాహానికి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మానవతా దృక్పథంతో తన వంతు సాయం చేయటాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్, స్థానిక యువకులు పాల్గొన్నారు.



## గల్ఫ్ మృతుల కుటుంబాల దీనస్థితిపై అధ్యయనం

**ముస్తాబాద్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ):**



ముస్తాబాద్ మండలంలో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లి ఆకస్మికంగా మరణించిన కార్మికుల కుటుంబాల పరిస్థితులను జాతీయ స్థాయిలో వెలుగులోకి తీసుకురా వాలనే ఉద్దేశంతో ఢిల్లీకి చెందిన ప్రముఖ స్వతంత్ర పాత్రికేయురాలు పునాం అగర్వాలశుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలోని గూడెం, పోతుగల్ గ్రామాల్లో పర్యటించారు. 2022 ఆగస్టు 20న దుబాయ్ నగరంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన దొంతు నరసయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. బీమా, అవయవదానం పరిహారం పొందే అంశంపై నరసయ్య నివాసానికి వెళ్లి ఆయన భార్య పుష్పలత, కుమార్తెలు శృతి, నితుషలను కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. నరసయ్య మరణానికి గల కారణాలు, మృతదేహం స్వదేశానికి చేరేందుకు పట్టిన సమయం, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందిందన్న విషయాలపై ఆమె వివరాలు సేకరించారు. ఈ పర్యటనలో ఎన్నారై సలహా కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, ఎన్నారై విభాగం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ నాయకులు గజ్జల రాజు, గుండెల్ని శ్రీనివాస్, ఎల్లయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సత్కారం

### సమాజ రక్షణలో పోలీసుల సేవలు అమూల్యం

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

సమాజ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కుటుంబ క్షేమాన్ని పక్కనపెట్టి నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎస్సై నక్క శామ్యూల్ పాల్ (సీసీఎస్ మంచిర్యాల), ఎస్సై నూనే శ్రీనివాస్ (మందమర్రి), ఏఎస్సై హెచ్ వెంకటేష్ బాబు (గోదావరిఖని వన్‌టౌన్), ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎండి అలీముద్దీన్ (సీఏఆర్ రామగుండం), హెడ్ కానిస్టేబుల్ ఎం విజేందర్ రెడ్డి (జూలపల్లి)లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. కొన్నిసార్లు ప్రాణాలకు తెగించి శాంతి భద్రతలను కాపాడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన కాకతీయ స్మార్ట్ కిడ్స్ వైజ్ఞానిక ప్రదర్శన

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

కట్టారంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సైన్స్ ఫెయిర్ మరియు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్--అర్చన, ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, వినూత్న ప్రాజెక్టులు తల్లిదండ్రులు మరియు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రాయోగికంగా అర్థం చేసుకునేలా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అదేవిధంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు తయారు చేసిన





ఆరోగ్యకరమైన వంటకాలు అందరి ప్రశంసలు పొందాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, బృందపనితనం పెరుగుతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి విద్యా కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ జి. క్రాంతి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో సివి రామన్‌కు నివాళులు



**చొప్పదండి, ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర వెంకట రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సైన్స్ పరికరములను ముగ్గుల పోటీ ద్వారా పలువురు విద్యార్థులు పాల్గొని ముగ్గులు వేశారు. సైన్స్ పరికరములను పరిచయం చేస్తూ వాటి ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ద్వారా దేశంలోని అత్యున్నతమైన నోబుల్ పురస్కారాన్ని అందుకున్నారని తెలియజేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్రశ్నించడం, ఆలోచించడం అలవర్చుకోవాలి అని తెలిపారు. ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకొని క్రమశిక్షణతో చదవాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, ఉపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ,సముద్రాల అంజయ్య, గట్టు శ్రీవాణి, సంగనభట్ల సురేందర్, బండపల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ పులి ఉదయ్ కుమార్ ,సి ఆర్ పి లు సురేందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**చొప్పదండి, ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి):**

చొప్పదండి మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం చైర్ పర్సన్ వడ్లూరి సరిత, కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులు, అమృత్ 2.0 పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు. పారిశుద్ధం పనులు, మంచినీటి సరఫరా, పన్ను వసూళ్లపై సమీక్ష చేశారు. జడ్పిహెచ్ఎస్ (బాలురు) ఆవరణలోని దుకాణాల యజమానులను ఇప్పటివరకు ఉన్న బకాయిలు చెల్లించాలని సూచించారు. సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస, మేనేజర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లి, భగత్ నగర్, మంకమ్మతోట, వావిలాలపల్లి ప్రాంతాల్లో గల అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ కు ఘన నివాళులు అర్పించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల, భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల, మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ మరియు అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు సి.వి. రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. సి.వి. రామన్ భారతదేశ వైజ్ఞానిక రంగానికి చేసిన సేవలు అమోఘమని, ఆయన చేసిన పరిశోధనలకు గుర్తింపుగా నోబెల్ బహుమతి అందుకున్నారని, భారతరత్న పురస్కారం పొందిన గొప్ప శాస్త్రవేత్త అని డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఆయన కనుగొన్న "రామన్ ఎఫెక్ట్" నేటికీ శాస్త్ర ప్రపంచంలో ప్రాముఖ్యతను సంతరించుకుందని గుర్తు చేశారు. యువత విద్యార్థులు రామన్ గారిని స్ఫూర్తిగా తీసుకుని నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు సౌరశక్తి, ఆహార



గొలుసు, కృత్రిమ మేధస్సు, రోబో టెక్నాలజీ, సేంద్రియ ఎరువులతో కూరగాయల సాగు, పరిశుభ్రత ప్రాముఖ్యత, గణిత విన్యాసాలు వంటి పలు అంశాలపై శాస్త్రీయ నమూనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. సి.వి. రామన్ గారి విశిష్టతను తెలియజేసే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గీర్వాణి విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ను కనుగొనడం జరిగిందని, ఆ రోజును పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు తమ తమ ప్రయోగాలతో, ప్రతిభ నైపుణ్యం తో ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం



**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం సాంబయ్య పల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులు బాధ్యతల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను సద్వినియోగం చేసుకుంటూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. సర్పంచ్ మాచర్ల రమాదేవి, జిపిఓ వీరేందర్, ఆర్ ఐ త్రిపాల్ సింగ్, కార్యదర్శి సంధ్య, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో జాతీయ సైన్స్ దినోత్సవం

**చొప్పదండి ,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరూ ఉత్సాహంగా ఇందులో పాల్గొని ప్రయోగాల ద్వారా ఎన్నో వైజ్ఞానిక విషయాలను అవగాహన చేసుకున్నారు. పాఠశాలలో సైన్స్ క్విజ్ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ సైన్స్ అనేటువంటిది మానవ జీవితాన్ని నిరంతరం నూతన ఆవిష్కరణలు చేస్తూ మానవుని ఉన్నత స్థాయికి తీసుకువెళుతుందని తెలిపారు. కార్యక్రమాలను సైన్సు ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు , ఉమారాణి , శ్రీకాంత్ లు నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజమౌళి, గంగాధర్, ప్రార్థన, లక్ష్మి, అనిత టీచర్ ట్రైనీలు పాల్గొన్నారు.



# దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రధాని మోదీ లక్ష్యం




**కరీంనగర్ కార్పొరేషన్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

యువత భాగస్వామ్యం తోనే దేశ ప్రగతి ఆధారపడి ఉందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వికసిత భారత్ 2047 కార్యక్రమ నేపథ్యంలో శనివారం రోజు కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా ప్రిన్సిపల్ ప్రొ" రామకృష్ణ ఆద్వర్యంలో " వికసిత్ భారత్ " అంశం ప్రసంగం పై రాష్ట్ర, జాతీయ స్థాయి ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నగర ప్రథమ పౌరులు కొలగాని శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై... జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుండి దాదాపు 200 పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని... " వికసిత్ భారత్ " కార్యక్రమం లో దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక తదితర అంశాల పై విద్యార్థులు ప్రసంగించడం జరిగింది. బారత దేశానికి 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టాలనే గొప్ప సంకల్పంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమంను ప్రవేశ పెట్టారు. ఇందులో భాగంగానే సంబంధిత అంశాల పై యువత ప్రసంగం, వారి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, సూచనల ఆధారంగా పలువురు విధ్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ దేశ ప్రగతి కోసం ప్రసంగించిన పలువురు విద్యార్థులను అభినందించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ ను కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వారి అధ్యాపక బృంధం శాలువాలతో సత్కరించి... పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా విద్యార్థుల ప్రసంగం అభినంధనీయం అన్నారు. దేశ ప్రగతిలో యువత ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. ఆర్థిక సామాజిక సాంకేతిక రంగాల్లో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత దేశం గొప్ప ప్రగతిని సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో యువత ప్రధాన పాత్ర పోషించాలని.... వారి నైపుణ్యం తో దేశం గొప్ప ప్రగతిని సాధించాలని అన్నారు. ప్రధాన నరేంద్ర మోడీ వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రధానంగా యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల అభివృద్ధిని ప్రోత్సహించడం, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతుల ఆదాయం మెరుగు పరచడం పేదరికాన్ని నిర్మూలించడం, దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం, రోడ్లు,రైల్వే, డిజిటల్ నెట్ వర్క్ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, అవినీతి రహిత పారదర్శక పాలన, సుపరిపాలన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. సంబంధిత అంశాల్లో ప్రధానంగా యువతకు, ప్రజలకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. వికసిత భారత్ 2047 అనేది కేవలం ప్రభుత్వ భాధ్యతే కాదని... ఇది ప్రతి పౌరుడి భాధ్యత అని పిలుపు నిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా భారత దేశ ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. భారత దేశం కు స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయ్యే నాటికి దేశం ఆగ్రగామిగా నిలుస్తుందన్నారు. నరేంద్ర మోడీ సంకల్పం, కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని... అది మనందరి భాధ్యత అన్నారు. వికసిత భారత్ మిషన్ లో యువత ముఖ్య పాత్ర పోషించి... నరేంద్ర మోడీ సంకల్పం నెరవేర్చాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు, కళాశాల వివిధ విభాగాల ప్రొఫేసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**కోనరావుపేట: ఫిబ్రవరి. 28(ప్రజాజ్యోతి)**



అనారోగ్య కారణాలచే ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న ముగ్గురు లబ్ధిదారులకు 4 లక్షల 70 వేల రూపాయల విలువగల సీఎంఆర్ చెక్కులను మండలం లోని నిజామాబాద్ గ్రామానికి చెందిన మహమ్మద్ అస్మా బేగం ,1 లక్ష 20 వేలు శివంగలపల్లి గ్రామానికి చెందిన మర్రి లత, 1 లక్ష 75 వేలు నాగారం గ్రామానికి చెందిన ఎక్కల దేవి రమ్య, 1 లక్ష 75 వేల రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కలిసి చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ,వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్, సర్పంచులు అంబటి చైతన్య సింగం శ్రీహరి, అప్పల నాగభూషణం, ఉప సర్పంచ్ పుట్ట లావణ్య, లంబరాజు, కోనరావుపేట సింగిల్ విండో మాజీ చైర్మన్ బంద నరసయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బుర్ర రవి, మోతే రామ్ రెడ్డి ,స్వామి రాములు, ధర్మయ్య ప్రశాంత్ ,శ్రీనివాస్, శేఖర్ ,భాస్కరరావు, మహిపాల్ రెడ్డి, దుర్గయ్య, కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు



## కస్తూర్బా గాంధీ పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు



**ముత్తారం ఫిబ్రవరి,28 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు అందరినీ అబ్బురపరిచాయి. విద్యార్థినులు తమ సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతిబింబించేలా వివిధ రకాల సైన్స్ నమూనాలు, ప్రయోగాలను ప్రదర్శించారు. బయోసైన్స్ ఉపాధ్యాయురాలు తోట రాధిక ఆధ్వర్యంలో బాలికలు తయారు చేసిన మానవ అవయవాల ఆకృతి నమూనాలు,పర్యావరణ పరిరక్షణ,నీటి సంరక్షణ,శక్తి ఉత్పత్తి వంటి అంశాలపై రూపొందించిన ప్రయోగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రతి నమూనాను విద్యార్థినులు స్పష్టంగా వివరించి,సందర్శకుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం విశేషం.ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన బాలికలను కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ జి.స్వప్న అభినందిస్తూ,శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంపొందిస్తామని తెలిపారు.

## జడ్ పి హెచ్ ఎస్ ఆరెందలో సైన్స్ దినోత్సవం

### విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించిన సైన్స్ ప్రదర్శన

**మంథని, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**



మంథని మండలంలోని జడ్ పి హెచ్ ఎస్ ఆరెంద పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలు, పరికరాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరమాణు నిర్మాణం, మానవ శరీర భాగాలు, విద్యుత్ వలయం, సహజ సూచికలు, ఆమ్ల--క్షార పరీక్షలు, రక్షిత మంచినీటి సరఫరా వంటి అంశాలపై ఆకర్షణీయమైన నమూనాలను రూపొందించి, వాటి పనితీరును సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రతి నమూనా ద్వారా శాస్త్రీయ భావనలు స్పష్టంగా అవగాహన అయ్యేలా వివరణ ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది. ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థిని ఆర్. అక్షిత మానవ శరీర భాగాలు, వాటి పేర్లు, పనితీరు, వాటికి సంక్రమించే వ్యాధులు, అవి సక్రమంగా పనిచేయకపోతే కలిగే నష్టాలపై స్పష్టంగా, వివరంగా వివరణ ఇవ్వడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రశంసలు పొందింది. ఆమె ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనించడం, ప్రశ్నించడం నేర్చుకున్నప్పుడే వారిలో శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతుందని అన్నారు. శాస్త్ర విజ్ఞానం దినసరి జీవితంలో ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఆర్పీ మల్లన్న మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తార్కికంగా ఆలోచించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. శాస్త్రం ద్వారా సమస్యలను విశ్లేషించే నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి. సువార్త, ఏ. మమత, కే. శ్రీవాణి, పి. పద్మజ, జి. శ్రీలత, ఎండి. గియాసుద్దీన్ పాల్గొన్నారు.

## స్పెల్ బి పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. విశ్వం హెడ్ టెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సెల్ఫీ బి పోటీలలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదివారం నిజాంబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఏం సంచిత్ మూడవ తరగతి, వి తనీష్ రావు ఐదవ తరగతి, ఎం సాహితీ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు మరింత ప్రతిభ చూపాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణికి పునర్జన్మ.. చిన్నారికి ప్రాణభిక్ష!

## యశోద వైద్యుల అద్భుతం అరుదైన గుండె జబ్బు ఉన్న మహిళకు సురక్షిత ప్రసవం

కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి )




జన్యుపరమైన గుండె జబ్బు, తీవ్రమైన పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక మహిళకు హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద హాస్పిటల్ వైద్యులు సురక్షితంగా పురుడు పోశారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సత్యప్రియ సాహూ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రియాన్ని మాట్లాడుతూ కరీంనగర్‌కు చెందిన 21 ఏళ్ల గర్భిణి తీవ్రమైన పల్మనరీ ఆర్టీరియల్ హైపర్‌టెన్షన్ (పీఏహెచ్), రైట్ వెంట్రిక్యులర్ డిస్ఫంక్షన్‌తో ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. . గతంలో ఆమెకు వీఎస్‌డీ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యం ఉండటంతో, గర్భధారణ సమయంలో కుడి గుండె వైఫల్యం చెంది ప్రాణాపాయం కలిగే ముప్పు పొంచి ఉందన్నారు.తమ వైద్య నిపుణుల బృందం అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించి, 29 వారాల సమయంలోనే అత్యవసర సిజేరియన్ (ఎల్ఎస్‌సీఎస్) నిర్వహించినట్లు పేర్కొన్నారు. . కేవలం 1.1 కిలోల బరువుతో జన్మించిన ఆడ శిశువుకు శ్వాసకోశ ఇబ్బందులు (ఆర్డీఎస్), సెప్సిస్ వంటి సమస్యలు తలెత్తాయి. వెంటనే చిన్నారిని అధునాతన ఎన్ఐసీయూలో ఉంచి 'ఇన్సూర్' పద్ధతిలో చికిత్స అందించామన్నారు. శిశువు గుండెలో ఉన్న రంధ్రాన్ని (పీడీఏ) డివైస్ క్లోజర్ ద్వారా విజయవంతంగా మూసివేసినట్లుతెలిపారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ క్షేమంగా కోలుకోవడంతో వారిని డిశ్చార్జ్ చేసినట్లు చేప్పారు తీవ్రమైన గుండె జబ్బు ఉన్న మహిళల్లో ప్రసవం అత్యంత క్లిష్టమైనదని, మల్టీడిసిప్లినరీ వైద్య బృంద సమన్వయంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. హై-రిస్క్ కేసులను ఎదు-ర్కోవడంలో యశోద ఆసుపత్రిలోని అత్యాధునిక వసతులు కీలక పాత్ర పోషించాయని వివరించారు. ఈ సమావేశం లో యూనిట్ హెడ్ కె. శ్రీనివాస రెడ్డి, ఏవీపీ శ్రీనివాస్ చిదుర పాల్గొన్నారు.

## గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు
## దొంగతనాల కట్టడికి పటిష్ట చర్యలు



మెట్‌పల్లి, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)

మండలంలోని వేంపేట్ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు గ్రామ పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆధునిక సీసీ కెమెరాలను నూతనంగా ఏర్పాటు చేశారు. గతంలో అమర్చిన కెమెరాలు సాంకేతిక కారణాలతో పనిచేయకపోవడం, ఇటీవలి కాలంలో దొంగతనాల భయం పెరగడంతో పోలీసులు అప్రమత్తం కావాలని సూచించారు. పోలీసుల సూచనల మేరకు గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్య వీధులు, ప్రవేశ మార్గాల వద్ద అత్యాధునిక నిఘా కెమెరాలను బిగించారు. కెమెరాల అమరిక, కవరేజీ పరిధిని సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎలేటి వినోద్ రెడ్డి, క్యాషియర్ బండారి సంతయ్యలు దగ్గరుండి పర్యవేక్షించారు. నాణ్యమైన పర్యవేక్షణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామస్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ దొంగతనాల నివారణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీసుల మార్గదర్శకత్వంలో గ్రామాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు గ్రామ కమిటీ సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, అధికారులను అభినందించారు. గ్రామ భద్రత కోసం తీసుకున్న ఈ చర్యలు శాంతి భద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## మల్యాల గ్రామంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ...మల్యాల గ్రామంలో.శ్రీ విశ్వేశ్వర స్వామి. ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో. పురోహితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో, శనివారం రోజున .శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, గ్రామ-స్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు,కాసర్ల వనిజ ఉమా రెడ్డి లతోపాటు పలువురి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జన వేణసదయ్య. సర్పంచులు భూసి సదాశివరెడ్డి.ఆరేల్లి రమేష్..మాజీ సర్పంచులు జక్క రవీందర్ .లంక రాజేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్. కాసర్ల మల్లారెడ్డి .వైస్ చైర్మన్ బసవత్తుల జ్ఞానేంద్ర చారి. తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ గడ్డపై బీఆర్ఎస్ భూస్థాపితం ఖాయం: ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):



కొన్ని రోజులుగా పాడి కౌశిక్ రెడ్డి వివిధ చానెల్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూలను పరిశీలిస్తే ఆయన మతి స్థిమితం కోల్పోయినట్టుగా ప్రవర్తిస్తున్నారని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ విమర్శించారు. వ్యక్తిగత ఇమేజ్ కోసం అధికారులను దూషించడం, తన మాటే నెగ్గాలనే ధోరణితో వ్యవహరించడం సరికాదన్నారు. కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్కటికి కూడా నిజం లేదని, అవన్నీ బోగస్ ముచ్చట్లు మాత్రమేనని తెలిపారు.శనివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల పరిధిలోని 98 మంది లబ్ధిదారులకు సుమారు రూ.36 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తనపై నమోదైన కేసులు ప్రజా ఉద్యమాల వల్ల కాకుండా అక్రమాలకు పాల్పడిన బాధితుల ఫిర్యాదుల మేరకే నమోదయ్యాయని అన్నారు. వ్యాపారులు, ఇసుక క్వారీ యజమానులను బెదిరించి అక్రమాలకు పాల్పడితే వారు స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసులు పెట్టారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమపాళ్లలో అమలవుతున్నాయని చెప్పారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జీర్ణించుకోలేక కౌశిక్ రెడ్డి అసహనంతో వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇకపై హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి స్థానం లేదని, భూస్థాపితం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కే. చంద్రశేఖర్ రావు బయటకు వస్తే ఏదో జరుగుతుందని చెప్పే కౌశిక్ రెడ్డికి, ప్రజలు ఇప్పటికే సమాధానం ఇచ్చారని అన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దెబ్బతీసి మళ్లీ అధికారం కోసం మాట్లాడుతున్నారని విమర్శించారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



వీణవంక, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )

వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందింది.ఓడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 12 గ్రామాల 26 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.9,52,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఓడితల ప్రణవ్ బాబు స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. అవసరమైన వారు సంకోచించకుండా దరఖాస్తు చేసుకుని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచ్‌లు అప్పల తిరుమల-శంకర్, కళకొండ సరోజన-మధుకర్ రెడ్డి, అందె శ్రీమతి-కుమార్, మాజీ సర్పంచ్‌లు పంజాల సతీష్, పానుగంటి మధుకర్, మ్యాక వీరయ్య, ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, సునీల్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, చేపూరి రాజు, అలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్, తోకల సంపత్ రెడ్డి, అవాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం




చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):

చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ రకాల మోడల్ లతో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కనబరిచిన సృజనాత్మక నైపుణ్యాలు అతిథులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. "ఫుట్ బాల్ ఫర్ స్కూల్స్" ప్రోగ్రాం లో భాగంగా ఫుట్ బాల్ లను పంపిణీ చేశారు.

## జడ్పిహెచ్‌ఎస్‌లో సైన్స్ డే వేడుకలు

కోనరావుపేట, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :



జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోనీ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉత్సాహంగా సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు విద్యార్థులు తయారుచేసిన శాస్త్రీయ నమూనాలు ఎంతో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా మండల విద్యాధికారి మురళి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు విద్యార్థులు చూపిన ప్రతిభ ప్రశంసనీయమని పేర్కొంటూ వారిని అభినందించారు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## పెగడపల్లి సన్ షైన్ ఉషన్న పల్లె పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం




కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .ఊసన్న పల్లి. పాఠశాలలో. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. ఈర్ల సమ్మయ్య. ఆధ్వర్యంలో. పెగడపల్లి గ్రామంలో గల సన్ షైన్ ప్రైవేటు. పాఠశాల. కరస్పాండెంట్ సయ్యద్ నజీర్ ల ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం రోజున ఘనంగా.నిర్వహించారు విద్యార్థులు చేసిన పలు ప్రయోగాలు .చిత్రకళ. ప్రదర్శనలు .చూపరులను ఆకట్టుకున్నాయి .ముఖ్య అతిథులుగా .మండల విద్యాధికారి .సిరిమల మహేష్. హాజరై .సైన్స్ గురించి .విద్యార్థులకు వివరించి. అభినందించారు .ఊసన్న పల్లె పాఠశాలలో ప్రతిభ. కనబరిచిన.విద్యార్థులకు. ప్రథమ. తృతీయ .తృతీయ. బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు. అమృత. సురేష్. కుమార్ .మంద శ్రీవాణి ఎడ్ల స్రవంతి .గోపిశెట్టి సుప్రియ. విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు .తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు




కొడిమ్యాల, ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి):

టైలర్స్ డే ను పురస్కరించుకుని మండల కేంద్రంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేరు కులదైవం కు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దీకొండ గంగాధర్, ఉపాధ్యక్షుడు రాపర్తి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి దీకొండ స్వామి, కోశాధికారులు దీకొండ శ్రీనివాస్, రాపర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రేకుల షెడ్డు ప్రారంభం

కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)

కరీంనగర్ లోని అంధుల పాఠశాలలో శనివారం భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కీర్తిశేషులు శ్రీమతి గుర్రం భారతి గారి జ్ఞాపకార్థంగా పచ్చిమట్ల స్వాతి చంద్రమౌళి సహకారంతో రేకుల షెడ్డు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల పాఠశాలలో రేకుల షెడ్డు నిర్మించడం అర్హనీయమని భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు చాలా బాగా ఉన్నాయని అన్నారు. ఈ షెడ్డు కు సహకరించిన స్వాతిని ఆర్డిఓ మహేశ్వర్,భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పెద్ది శ్రీనివాస్, మారం వెంకన్న , తాటిపల్లి సతీష్ బాబు, చిట్టుమల్ల శ్రీనివాస్ ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, సరళ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు




గంభీరావుపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన, ఫిజికల్ సైన్స్,లైఫ్ సైన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ వల్ల మనం సైన్స్ డే ని నిర్వహించుకుంటున్నాం. అతని యొక్క జీవితం సైన్స్ పట్ల ఉత్సాహం కలిగి ఉండి, నూతన ఆవిష్కరణ కర్తలుగా మారి, శాస్త్రీయ పరిశోధన వైపు అడుగులు వేస్తూ శాస్త్రీయ రంగానికి ఉపయోగపడాలని, 2026వ సంవత్సరము నేపథ్యంలో కేటలైజింగ్ వికసిత్ భారత్ లో భాగంగా " ఉమెన్ ఇన్ సైన్స్ " ద్వారా స్త్రీల యొక్క సేవ ఉండాలని, సైన్స్ పై అభిలాషను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్,పోస్టర్, రంగోలి, పి.పి. టి.లను ప్రిన్సిపాల్ చూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్.పి.ఓ. పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.శ్రావణ్ కుమార్,స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. ఆది విష్ణు, వి.వాణి, డాక్టర్. కె.వి.బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్ సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం, రవీందర్, దీపికా, భార్గవి, శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నులు చెల్లించని మొండి బకాయి దారులకు నోటీసులు జారీ

కరీంనగర్ కార్పొరేషన్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నుల భాగంగా శనివారం రోజు నగరలోని పలు డివిజన్లలో పర్యటించారు. రేకుర్తి, కాపు వాడు,అలుగునూరు, రాంనగర్, కోతి రాంపూర్ లలో ఆస్తి పన్నుల వసూళ్ళను తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు స్వయంగా పలు వ్యాపార షాపులను అధికారులతో కలిసి సంధర్శించి... ట్రేడ్ లైసెన్స్ తనిఖీ చేశారు. మొండి బకాయి దారుల ఆస్తి పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ జారీ పై రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగర ప్రజలు తమ ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు, నల్లా పన్నులను సకాలంలో చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధి కి సహాకరించాలన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగుస్తున్నందున తమ ఇంటి పన్నులను తప్పక చెల్లించి సహాకరించాలన్నారు. వార్డు ఆఫీసర్లు డివిజన్ల వారిగా పీల్డ్ లెవల్ లో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మొండి బకాయి దారుల నుండి పన్నులు కట్టించేలా రెవెన్యూ విభాగం అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. పెద్ద మెత్తంలో బకాయి పెండింగ్ లో ఉన్న బకాయి దారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని... నోటీసు గడువు అనంతరం చెల్లించని బకాయి దారుల పై చట్ట పరమైన చర్యలు తీస్కోవాలన్నారు. బకాయి దారులు ఆస్తి పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధి కి సహాకరించాలన్నారు. అంతే కాకుండా నగరంలో వివిధ వ్యాపార సంస్థలు నడిపే వారు తప్పకుండ నగరపాలక సంస్థ ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందాలన్నారు. గడువు అయిపోయన వ్యాపారులు మీ యొక్క ట్రేడ్ లైసెన్స్ ను రెన్యూవల్ చేస్కోవాలని కోరారు. ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించని వారు మీ గడువు ప్రకారం ట్రేడ్ లైసెన్స్ పన్నులు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కోట పబ్లిక్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రతిభా ప్రదర్శనలు చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి

కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి )

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ నగరంలోని రేకుర్తి లో గల కోట పబ్లిక్ స్కూల్లో శనివారం వైజ్ఞానికోత్సవ వాతావరణం నెలకొంది. విద్యార్థులు స్వయంగా రూపొందించిన పలు శాస్త్రీయ నమూనాలు, ప్రత్యక్ష ప్రయోగాలు, వినూత్న ఆవిష్కరణలతో కూడిన ప్రదర్శనలు నిర్వహించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, పర్యావరణ శాస్త్రం ల్యాబ్ తదితర విభాగాలకు చెందిన మోడళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నీటి శుద్ధి విధానాలు, సౌరశక్తి వినియోగం, ఎలక్ట్రిక్ సర్క్యూట్ నమూనాలు, అగ్నిపర్వత



విస్ఫోటనం నమూనా, రోబోటిక్స్ ప్రాథమిక రూపకల్పనలు వంటి ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు సులభ ప్రయోగాల ద్వారా శాస్త్ర సూత్రాలను స్పష్టంగా వివరిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల అధినేత డాక్టర్ డి అంజిరెడ్డి హాజరై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా వీక్షించారు. ప్రతి మోడల్ వద్ద ఆగి విద్యార్థులను ప్రశ్నిస్తూ, వారి ఆలోచన విధానాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక విద్యపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయసులోనే పరిశోధనా దృక్పథం పెంపొందితే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగగలరని డాక్టర్ డి అంజిరెడ్డి ఆకాంక్షించారు. జాతీయ సైన్స్ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, శాస్త్రీయ ఆలోచనలను ఆచరణలో పెట్టే రోజు కావాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించి ప్రతి ప్రాజెక్టును శ్రద్ధగా సిద్ధం చేయించారని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాస్త్రవేత్తల వేషధారణలో పాల్గొని ప్రసంగాలు చేశారు. శాస్త్రీయ క్విజ్, పోస్టర్ ప్రదర్శనలు, మోడల్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు. మొత్తం మీద జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోట పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని మరింత పెంచాయని ప్రిన్సిపాల్ అధ్యాపకులు తెలిపారు.



# విజ్‌డమ్ విద్యాభారతిలో సైన్స్ డే




**కొడిమ్యాల, ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని విజ్‌డమ్,విద్యాభారతి విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన పలు ప్రయోగాలు, ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సి.వి రామన్ జీవిత విశేషాలను ఉపాధ్యాయులు వివరించారు. 1930లో నోబెల్ బహుమతి అందుకున్న ఆయన కృషిని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పరిశోధనాభిలాష పెంపొందించాలి




**రాయికల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

పిల్లల్లో పరిశీలనా శక్తి పరిశోధనాభిలాష పెంపొందించాలని పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు.జాతీయసైన్స్ దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో శనివారం విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు పరికరాల ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జీవవైవిధ్యం వంటి అంశాల పై అభిరుచిని కలిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎ.పద్మ, ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ,జి.తరంగిణి,యస్.శోభ,పి.రమేష్, యం.డి.రాజమహ్మద్ సి ఆర్ పి కె రవీందర్ తదితరులు పాల్గొన్నారు సైన్స్ ప్రదర్శన లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

## వైభవంగా ఇటిక్యాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**రాయికల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పండితులు కళ్యాణాచార్యులు రామకృష్ణచార్యులు, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి తులాభారం నిర్వహించారు..గ్రామ ప్రజల సౌజన్యంతో భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవల్లి సేవా సమితి 15 మంది సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రఘునాథ్, వేణు, శ్రీనివాస్, చిన్న లింబాద్రిగౌడ్, లక్ష్మయ్య, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.







# వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణ వైభోగం

**భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ**
**కోనేరు నిర్మాణంకు 5 లక్షల విరాళం**
**ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ**
**ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి**





**జమ్మికుంట, ఫిబ్రవరి28 ( ప్రజా జ్యోతి):**

ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి ఎర్రగుట్టలపై స్వయంభుగా వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణాన్ని కను లారా తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల 'నమో నరసింహ' నామ–స్మరణతో మార్మోగింది. ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రో చ్ఛారణల మధ్య స్వామివారి కళ్యాణ ఘట్టం ఘనంగా నిర్వహించారు. దివ్య ముహూర్త సమయానికి దేవతామూర్తుల శిరస్సుపై జీలకర్ర––బెల్లం పెట్టి, మంగళసూత్రధారణను రమణీయంగా సాగించారు. తలంబ్రాల ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, కళ్యాణ మహోత్సవ వేళ భక్త జన సమూహం ఆ దృశ్యాన్ని కనులారా తిలకించింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కోనేరు నిర్మాణానికి చిన్న కోమటిపల్లి కి చెందిన మూడెడ్ల కుమారస్వామి రూ.5 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి, సర్పంచ్ మూడేడ్ల కుమారస్వామి, వైస్ చైర్మన్ మూడేడ్ల రమేష్, క్యాషియర్ చుక్క వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మూడేడ్ల శ్రీనివాస్, వెల్లి శేషు, బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్, గూడెపు రమేష్, మారేపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పేట కౌన్సిలర్ శ్రీలతక్రాంతి నూతన వాహనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బోయిన్‌పేట 6వ వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తుపై పోటీ చేసి, పెద్దపల్లి జిల్లాలోనే రికార్డు స్థాయి మెజారిటీతో ఘన విజయం సాధించిన కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి నూతన సఫారి వాహనాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్ షోరూంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రాంతి దంపతులను మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వదించి, శాలువాతో సత్కరించారు. ప్రజల మద్దతుతో రికార్డు మెజారిటీ సాధించిన శ్రీలతక్రాంతి సేవలను ప్రశంసించిన మంత్రి, బోయిన్‌పేట అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బోయి–న్‌పేట ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో శ్రీలతక్రాంతి ముందుండాలని సూచించారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ, నియోజకవర్గంలో ఆదర్శ పాలన అందించాలని ఆకాంక్షించారు.

## అవార్డు గెలుచుకున్న సైనిక్ విద్యార్థులు



**చొప్పదండి, ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు" ఇన్నోవేషన్ ఛాంపియన్ అవార్డు " గెలుచుకున్నారు. హైదరాబాదులోని ఉప్పల్ మినీ శిల్పారామం లో శనివారం జరిగిన 5వ రోబోటిక్స్ ఎగ్జిబిషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో సైనిక్ విద్యార్థులు ఆర్. సాత్విక్, బి. హేమచంద్ర పాల్గొన్నారు. రోబోటిక్స్ ఆవిష్కరణలో సవాళ్లు అనే అంశంపై ఏడు లెవెల్ సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకొని అవార్డు సాధించారు. అవార్డు సాధించిన విద్యార్థులను పాఠశాల కర్నల్ రాజా దత్త, ప్రిన్సిపల్ లింగయ్య తదితరులు అభినందించారు.

# ఆన్‌లైన్లోనే యూరియా అమ్మకం

**వ్యవసాయ అధికారి వెంకటేశ్.**



**శంకరపట్నం, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలోని రైతు వేదికలో శనివారం రోజు మండలంలోని సొసైటీ, ఆగ్రోస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లకు వ్యవసాయ అధికారి జి. వెంకటేశ్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. యూరియాను బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మాలని, యూరియా వచ్చిన రోజు ఉదయం 9 గంటలకు లేదా మధ్యాహ్నం 12 గంటలకు లేదా సాయంత్రం 4 గంటలకు మాత్రమే ఆన్లైన్ లో బుకింగ్ కోసం పొందుపరచాలని ఆదేశించారు. రైతులు యూరియా కోసం రోజంతా ఫోన్ చూసుకుంటూ గందరగోళ పడకుండా పై సమయం లో మాత్రమే చెక్ చేసుకొని యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ రాజ్ కుమార్, డీలర్లు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )**

కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు అద్భుతమైన సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణను స్మరించుకుంటూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి, సైన్స్ బృందం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్ ప్రాముఖ్యత, ఆవశ్యకత మరియు ప్లాస్టిక్ వాడకం తగ్గించాల్సిన అవసరంపై నృత్య, నాటక ప్రదర్శనల ద్వారా సందేశం అందించారు. వారు రూపొందించిన వివిధ వర్కింగ్ మోడల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సోలార్ ఎనర్జీ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్ వంటి అంశాలపై చేసిన ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. కార్యక్రమం విజ్ఞానోత్సాహ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు

ప్రజలకు సాంకేతికత చేరువ చేయడం ద్వారా ట్రిలియన్ డాలర్ ఎకనామి గా తెలంగాణ ఎదుగుతుంది

ఇన్నోవేషన్ ఎక్స్‌పోలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**

నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డ్రీమ్, రైస్, స్టార్ట్ నినాదంతో ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథని లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథని లో ఉన్న టీ- వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు.నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2, టైర్ 3 , రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫిడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ పని చేస్తుందని ని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీ- వర్క్స్ యూనిట్ ను 7 నెలల క్రితం మంథని లో ప్రారంభించామని, ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏ.ఐ. బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారానికి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సి.ఈ.ఓ.జోగేందర్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా "ముస్కాన్" వార్షికోత్సవం



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**



స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో "ముస్కాన్" పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పారమిత, ఎక్స్‌ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల హృదయాల్లో చిరునవ్వులు వికసింపజేసి, వారి భవిష్యత్తుకు మంచి మార్గం వేయాలనే ఆలోచనతో ఈ వేడుకలను నిర్వహించారు. "మనం చిరునవ్వులం మేం చిన్న రాయబారులం... మా చిరునవ్వులతో ప్రపంచాన్ని సంతోషపెట్టగలం" అనే ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి.తెలుగు, తమిళం, హిందీ, పంజాబీ భాషలలో ఆనందం, చిరునవ్వును పంచే పాటలతో చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆత్మస్థైర్యం, వేదికపై చూపిన ప్రతిభ తల్లిదండ్రులు, అతిథులను అలరించింది.ఈ సందర్భంగా డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, ఉరుకుల పరుగుల జీవితంలో మనం ఎదుర్కొనే ఒత్తిడికి నిజమైన ఉపశమనం చిన్నారుల చిరునవ్వులలోనే దొరుకుతుందని అన్నారు. పిల్లల నవ్వులు వికసించే ఇల్లు, సమాజం ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. పిల్లలకు భయం లేని, ఒత్తిడి లేని ఆనందభరితమైన బాల్యాన్ని అందించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందిస్తూ, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగసాగర్ లో క్షుద్ర పూజల కలకలం

### భయాందోళనలో గ్రామస్థులు

**బీర్ పూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామ శివార్లలో వరుసగా జరుగుతున్న క్షుద్ర పూజలు స్థానిక ప్రజలను వణికిస్తున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయాల్లో ఈ పనులు చేస్తుండటంతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. తాజాగా, గ్రామానికి చెందిన శ్రీరాముల గంగయ్య తండ్రి మల్లయ్య పొలం వద్ద ఉన్న చింత చెట్టు ముందు గత మూడు రోజుల నుండి ఈ క్షుద్ర పూజలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఒక కొత్త పద్ధతిలో, నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, మరియు ఇతర పూజా సామాగ్రితో ఈ వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో నాగవత్ రాజేష్ తండ్రి గోవింద నాయక్ ఇంటి ముందు ఇలాంటి పూజలే జరిగాయి. ఆ తర్వాత బాణావత్ గంగారాం ఇంటి పక్కన కూడా గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించి స్థానికులను భయభ్రాంతులకు గురిచేశారు. గ్రామస్తుల ఆవేదన: వరుసగా జరుగుతున్న ఈ ఘటనల వెనుక ఎవరున్నారో తెలియక గ్రామస్థులు భయాందోళనకు లోనవుతున్నారు. ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. పోలీసులు స్పందించి, రాత్రి పూట గస్తీ పెంచి, ఈ పనులకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవాలని రంగసాగర్ గ్రామస్తులు కోరుతున్నారు.

## జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు

**జమ్మికుంట, ఫిబ్రవరి28( ప్రజాజ్యోతి ):**




ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ముందుగా పాఠశాల కిచెన్ గార్డెన్‌ను సందర్శించి విద్యార్థులు సాగుచేసిన కూరగాయలు, ఆకుకూరలను పరిశీలించి వారితో ముచ్చటించారు. అనంతరం సైన్స్ డే కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడళ్లను వీక్షించి అభినందించారు. కె. వీణ ప్రణతి మాట్లాడుతూ బాల బాలికలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే ఫిర్యాదు చేస్తే ఫోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం నేరమని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, లైసెన్స్‌కు 18 సంవత్సరాలు నిండాలని, హెల్మెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బాల కార్మికులపై సమాచారం ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. పి.బి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలను అప్రమత్తంగా ఉపయోగించాలని తెలిపారు. గుర్తు తెలియని కాల్స్, లింకులు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు. బాల్యవివాహాలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించినట్లయితే పరీక్షల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు, విద్యార్థులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండల తహసీల్దార్ బి. భాస్కర్, సర్పంచ్ దారా సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు తస్మిన్ నజ్మీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# 41 ఏళ్ల విద్యా సేవకు ఘనంగా వీడ్కోలు

### రాచర్ల బొప్పాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను టి మధుమాలతి పదవీ విరమణ

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి )



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ సీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా సేవలందించిన టి మధుమాలతి పదవి విరమణ కార్యక్రమము ఆత్మీయ వాతావరణంను ఘనంగా నిర్వహించారు. నాలుగు దిశాబ్దాలు పైగా సాగిన ఆమె విద్యా సేవలకు ముగింపు పలుకుతూ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు బవోద్యోగ వాతావరణంలో వీడుకోలు పలికారు. 1965 లో ఫిబ్రవరిలో టి రాములు రత్నమ్మ దంపతులకు జన్మించిన 1985లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వృత్తిలో మెదక్ జిల్లాలో ప్రవేశించారు . తండ్రితో పాటు ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించిన ఘనత ఆమెకే దక్కింది. కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల ప్రభుత్వ బాలికల పాఠశాలలో 11 సంవత్సరాలు సేవలందించి అనంతరం తంగళ్ళపల్లి ,కరీంనగర్ ప్రాంతాల్లో తన సేవలో కొనసాగించారు. చివరగా రాచర్ల బొప్పాపూర్ పాఠశాలలు రెండేళ్ల పాటు ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించిన పాఠశాలను అభివృద్ధి చేశారు .బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు సేవలను ప్రశంసించారు. ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు పాల్గొని అభివృద్ధి భర్త శ్రీనివాస్ పిల్లలతో కలిసి ఆమె మిగిలిన జీవితాన్ని ఆనందంగా గడపాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి కృష్ణ పద్మారెడ్డి దామోదర్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ ఓటమికి కేటీఆర్, హరీష్‌రావుల అహంకారమే కారణం

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )

బీఆర్ఎస్ పార్టీ ఓటమికి పార్టీ అగ్రనేతల అహంకార ధోరణే ప్రధాన కారణమని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.కార్యకర్తలను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడం వల్లే పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొన్నదని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్లో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. ఆ సమావేశంలో పలువురు నేతలు నేరుగా కే.టి. రామారావు మరియు టి. హరీష్ రావుల నాయకత్వ శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంతకాలం కార్యకర్తలకు దూరంగా ఉండి, ఉద్యమకారులను పక్కన పెట్టి, పైరవీకారులు మరియు అవకాశవాదులను ప్రోత్సహించడం వల్లే భారత రాష్ట్ర సమితి ఓటమిని చవిచూసిందని ఆయన అన్నారు. తెచ్చుకున్న తెలంగాణ అభివృద్ధిపైనే దృష్టి పెట్టాల్సిన సమయంలో జాతీయ రాజకీయాలపై దృష్టి మళ్లించడం కూడా ఓటమికి కారణమైందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయని విమర్శించారు. పార్టీ ఓటమికి ఢిల్లీ మద్యం కేసే కారణమని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల కల్వకుంట్ల కవితకు న్యాయస్థానం క్లీన్‌చిట్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ సమాజం ఆనందం వ్యక్తం చేస్తుండగా, ఓటమికి అదే కారణమని వ్యాఖ్యానించడం తగదని అన్నారు. కష్టకాలంలో కవితకు అండగా నిలవాల్సిన



సమయంలో ఆమెను పక్కన పెట్టే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ఎలాంటి కారణం లేకుండా పార్టీ నుంచి దూరం చేస్తే తెలంగాణ ప్రజలు ఆమెను భవిష్యత్ నాయకురాలిగా స్వీకరిస్తారని గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు పాటిస్తే తొందరగా నయం అవుతుంది

### టీబి స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్

ముత్తారం ఫిబ్రవరి ,28 (ప్రజాజ్యోతి)

టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉన్నట్లయితే త్వరలోనే నయమవుతుంది అని టీబి స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ తెలిపారు శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమరేందర్ రావు తో కలిసి టీబి స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓడేడు మచ్చుపేట గ్రామపంచాయతీలోని టీబీ చాంపియన్స్ను కలసి వారికి టీబీ మీద అవగాహన కల్పించారు ఈ సందర్భంగా టిబి సోకిన వారికి పలు సూచనలు చేశారు టీబీ వ్యాధి లక్షణాలను ఉన్నవారు జాగ్రత్తలు పాటిస్తూ టీబి పరీక్షలు ఎప్పుడు చేసుకోవాలని సూచించారు టీబీ పాజిటివ్ వస్తే మందులు ఏ విధంగా వాడాలి అనే విషయాలపై వివరణలు తీసుకుంటూ సలహాలు ఇవ్వాలని వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులను అందజేస్తారని అన్నారు ఆరోగ్య



కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల పర్యవేక్షణలో ఎల్లప్పుడూ ఉంటుందని వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నయం చేయవచ్చునని అన్నారు రెండు వారాలకు మించి దగ్గు ఉన్న లేదా హై ఫీవర్ ఉన్న టీవీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు టీవీ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ అభిమానాలు చూపించాలి గాని దూరం పెట్టకూడదని సూచించారు ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా లభిస్తాయని క్షయ వ్యాధికి ఎవరు భయపడకూడదని అన్నారు పల్లె దావకాన ఇంచార్జ్ బొల్లం దీప్తి హెల్త్ సూపర్వైజర్ రమాదేవి వైద్య సిబ్బంది సుజాత లత రజిత కల్పన శైలజ పాల్గొన్నారు.

# వైద్యులు ప్రాణాలు కాపాడడానికే... తీసేందుకు కాదు

### నల్ల రిబ్బన్లతో ఐఎంఏ,తానా వైద్యుల నిరసన

### పోలీస్ కమిషనర్ కు వినతి

కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)




వైద్య వృత్తిపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ కరీంనగర్‌లోని ఐఎంఏ హాల్‌లో శనివారం వైద్యులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీనియర్ పీడియాట్రీషియన్‌పై దాడి జరిగిన ఘటనను హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడేందుకు వెళ్లిన వైద్యుడిపై దాడి చేయడంతో పాటు దుర్భాషలాడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా వైద్య వర్గాల్లో ఆగ్రహాన్ని రేపింది. బండ్లగూడ సన్ సిటీలోని క్రియాన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆరు నెలల శిశువు మృతి చెందిన నేపథ్యంలో ఆ ఆసుపత్రి వైద్యుడిపై వందలాది మంది దాడికి దిగడం తీవ్ర ఆందోళన కలిగించిందని వైద్యులు పేర్కొన్నారు. తానా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కటారి మాట్లాడుతూ చిన్న హాస్పిటళ్లపై దాడులు జరగడం ప్రజలకు మేలు చేయదన్నారు. “రోగుల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసే వైద్యులపై దాడులు చేయడం సమాజానికి ప్రమాదకరం. ఇలాంటి సంఘటనలు కొనసాగితే చిన్న ఆసుపత్రులు మూతపడే ప్రమాదం ఉంది. చివరికి నష్టపోయేది సాధారణ ప్రజలే” అని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి వర్గాలకు చిన్న హాస్పిటళ్లు ఆధారమని ఆయన గుర్తుచేశారు. లీగల్ సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని దాడులకు దిగడం సమంజసం కాదన్నారు. అవసరమైతే అధికారులకు ఫిర్యాదు చేసి చట్టబద్ధంగా న్యాయం కోరాలని సూచించారు. వైద్యులపై దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలంటూ త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ ఆరు నెలల శిశువు మృతి చెందిందనే కారణంతో ఒక వైద్యుడిపై వందలాది మంది దాడి చేయడం పూర్తిగా ఖండించదగిన చర్య అన్నారు. “వైద్యులు రోగుల ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తారు. ప్రాణాలు తీయాలనే ఉద్దేశం ఎప్పటికీ ఉండదు. అత్యవసర పరిస్థితుల్లో అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటే ప్రతి సారి వైద్యులను బాధ్యులుగా చూడటం సరైంది కాదు” అని పేర్కొన్నారు. కరోనా సమయంలో వైద్యులను దేవుళ్లుగా భావించిన ప్రజలు నేడు వారిపై తిరగబడటం బాధాకరమన్నారు. అన్యాయం జరిగిందని భావిస్తే చట్టపరమైన మార్గాల్లో పోరాడాలని, హింసకు పాల్పడటం సమాజానికి మేలు చేయదని సూచించారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎనమల నరేష్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి అమానుష సంఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. ప్రతి వైద్యుడు తన రోగిని కాపాడాలనే ధ్యేయంతోనే పనిచేస్తాడని, అదే తనకు గౌరవం, పేరు తీసుకువస్తుందని తెలిపారు. చిన్న ఆసుపత్రుల్లో తక్కువ ఖర్చుతో చికిత్స అందుతుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వ్యయం ఎక్కువగా ఉంటుందని ప్రజలు గుర్తించాలన్నారు. ఇలాంటి దాడులు కొనసాగితే చిన్న హాస్పిటళ్ల మనుగడకే ప్రశ్నార్థకం తలెత్తుతుందని హెచ్చరించారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు, కోశాధికారి డా. నీలిమ కాసం ,డా.విజయేంద్ర రెడ్డి, డా.బి.ఎన్.రావు డాక్టర్. సురేష్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజకుమార్, ఎఫ్ఒజీఎస్ఐ కార్యదర్శి డా. శ్రావంతి, కోశాధికారి డా. స్వప్న కె ,ఐఏపి జిల్లా అధ్యక్షుడిగా డా. రామ్ మోహన్, కార్యదర్శిగా డా. రఘునాథ్, డాక్టర్ పి ఆర్ రాజేందర్,డా. శ్రీలత రెడ్డి, డా. మోహన్ రెడ్డి, డా. ఝాన్సీ, డా. హిమబిందు, డా. విజయ్ కుమార్, డా. కృష్ణమూర్తి, డా. వేణుగోపాల్, డా. శివకుమార్, డా. రవికాంత్, డా.జే.సురేష్ కుమార్, డా. జ్యోతి ఎన్, డా. తత్వీక, డా. శ్రీలక్ష్మి, డా. శ్రవణ్, డా. జాదవ్ ,డా.సుధీర్,డా.సునీల్ రెడ్డి,డా.నరేందర్, డా.ఐ.రవీందర్,డా.విజయ లక్ష్మి,డా.విద్య,డా.నవీన్ పలువురు సీనియర్ వైద్యులు, యువ డాక్టర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో ప్రమాదాల నివారణ సాధ్యం

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





ఎన్టిపిసి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహన దారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మే-రకు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రెండో విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖనిలోని సింగరేణి విటిసి కేంద్రంలో శనివారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్‌కు ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కమిషనర్ మాట్లాడుతూ యువత, డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, అయితే ప్రమాదాల నివారణకు ప్రతి వ్యక్తి స్వచ్ఛందంగా నియమాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా సుమారు 80 శాతం వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రాణం కంటే విలువైనది మరొకటి లేదని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతపై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రాజేశ్వరరావు, రోడ్ సేఫ్టీ ఇన్‌చార్జ్ రమేష్‌బాబు, ఎస్ఐలు మనోహర్, హరీష్ శేఖర్, విటిసి ప్రిన్సిపల్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టాలు తప్పిన బడ్జెట్ బండి ప్రజలపై భారాల వర్షం!



మంథని, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :

మంథని ఫ్రెండ్స్ క్లబ్ హాల్లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో "పట్టాలు తప్పిన బడ్జెట్ బండి -- ప్రజలపై భారాలు" అనే అంశంపై నిర్వహించిన సదస్సు సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన ఉద్ధృతంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. యాకయ్య, ప్రముఖ న్యాయవాది కే. రగోతంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, కార్యదర్శి బూడిద గణేష్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వై. యాకయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షక వ్యతిరేకం, పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలం అని మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి అరకొర నిధులు కేటాయించి, విద్య -- వైద్య రంగాలకు మొండిచేయి చూపారని, కార్మికులు, కష్టజీవులు, పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచి జిరాంజి పథకం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, ఈ పథకానికి కనీసం రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఉపాధి హామీలో రెండు పూటల ఫోటో యాప్, అనేక షరతులు విధించి పేదలకు పని అందకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించేందుకు మార్చి నెలలో ప్రతి గ్రామంలో ప్రజలను కలుస్తూ జిరాంజి పథకం రద్దు కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వేప చెట్టు రాజన్న, ఆర్ల సందీప్, బెజ్జంకి డిగంబర్, గొర్రెంకల సురేష్, ననుబోతుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ ఫెయిర్ వేడుకలు

గంభీరావుపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ఆక్స్ఫర్డ్ పాఠశాలలోజాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున ఇగ్నైట్ 2 కె26 లో భాగంగా విద్యార్థులు సుమారు 200 రకాల ప్రాజెక్టును తయారుచేసి ప్రదర్శించారు. ఎయిర్ డిసాస్టర్, హిమో డయాలసిస్ లాంటి ప్రాజెక్టులే కాకుండా సైన్స్ పైన అవగాహన కల్పిస్తూ అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని తమ సంతోషాన్ని తెలియజేస్తూ విద్యార్థులను ఆశీర్వదిం చారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో మానసిక వికాసాన్ని, వివేకాన్ని, మనోబలాన్ని పెంపొందిస్తాయని ఇటువంటి కార్యక్రమాలకు విద్యార్థులను ప్రోత్సహించాలనీ తల్లిదండ్రులను కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు కిషన్, పద్మజ, దేవరాజు, పాఠశాల యాజ మాన్యం బచ్చురాంప్రసాద్ , నేవూరి కమలాకర్ రెడ్డి తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కోరపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జమ్మికుంట, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి ):

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండలం లోని కోరపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ మేళాను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శా-స్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. విజ్ఞాన శాస్త్రం దేశ అభివృద్ధికి పునాది అని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమానికి కోరపల్లి ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం ముఖ్య అతిథిగా, న్యాయ నిర్ణేతగా హాజరై విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలించారు. వాటిలో నుంచి నాలుగు ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి ప్రశంసించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం అభినందనీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ పెండెం శ్రీనివాస్, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ రవికాంత్ రాజు గైడ్ టీచర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



రాయికల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శా-స్త్రవేత్త సర్ సి.వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ పరిశోధనాత్మక భావనలను పెంపొందించుకోవాలని సూచించారు. సర్ సి.వి. రామన్ చేసిన పరిశోధనలు భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు అయిత శ్రీలక్ష్మి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్వేత, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం ,





ఎండపల్లి, ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)

ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం శనివారం రాత్రి కన్నుల పండగగా జరిగింది. పండంటి వెన్నెలలో దేవతలకు నిర్మించిన కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం మామిడాకుల తోరణాలు, అరటి పిలకల స్వాగతాలు, వేద పండితుల మంత్రవచనాలు,మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తులను కనువిందు చేసే విధంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగా చార్యులు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు జల్లెల్ల కనకయ్య ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అరిగేల జయవ్వ రవి,పాలక వర్గ సభ్యులు భక్తులు గ్రామస్తులు సమక్షంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించటానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది.

# గీతా విద్యాలయంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే, ఫుడ్ ఫెస్టివల్

చొప్పదండి ,ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలు , వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొని పాఠశాలకు వచ్చి వాటిని ఏ విధంగా తయారు చేశారో వివరించారు. పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలు..




**మేడిపల్లి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 15వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా ాచీ= గార్డెన్లో లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్,మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటికన్నా జ్ఞానం వెళ్లకట్టలేనిదని, లక్ష్మికటాక్షం అందరికి ఉండొచని , కానీ సరస్వతీ మాత్రం కొందరి సొంతమన్నారు.15 సంవత్సరాలు గా నాణ్యమైనవిద్యను అందిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, భవిష్యత్తు లో ఇదే విదంగా ముందుకు సాగుతామన్నారు.ముఖ్య అతిథి గా పాల్గొన్న మేడిపల్లి ా× మాడ శ్రీధర్ రెడ్డ్ మాట్లాడుతూ ఇంట్లో పిల్లలు ఎం చేస్తున్నారు, ఎలా చదువుతున్నారుఅన్న విషయాలు స్వయంగా గమనించాల న్నారు. సెలఫోన్ కు బానిసలు కాకుండా,సైబర్ ఉచ్చులో చిక్కి జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు .తల్లిదండ్రులు పేరెంటల్ కంట్రోల్ అండ్ వెల్ బీయింగ్ అనే ఆప్షన్ ద్వారా పిల్లలకదలికలను గమనించాలన్నారు. అతిధిగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్ 10 వ తరగతి విద్యార్థులకు పరిక్ష ప్యాడ్ లను అందించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సర్పంచ్ మకిలి దాసు, ఉపసర్పంచ్ అర్జున్,చైర్మన్ కుందారపు జితేందర్, డైరెక్టర్లు గ్యాద నాగరాజు గంగాధర్ , మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్లు దయాకర్, కిషోర్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆహ్వానితులను ఆకట్టుకొన్నాయి.

## బిజెపి పార్టీలో చేరిన డాక్టర్ అనుప్ రావుని సన్మానించిన ఎర్ర లక్ష్మి



**మల్లాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి )**

బిజెపి పార్టీలో చేరిన డాక్టర్ అనుప్ రావు గారిని సన్మానించిన ఎర్ర లక్ష్మి . ఇట్టి కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి బిజెపి పార్టీలో చేరిన డాక్టర్ అనుప్ రావ్ గారిని స్వగృహంలో సన్మానం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో బిజెపి మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## డ్రైనేజీ పనుల పరిశీలన





**ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 28:**

ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో ఒకటవ డివిజన్ పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ కాలనీ సబ్‌స్టేషన్ మెయిన్ రోడ్డు ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ పరిశీలించారు. డ్రైనేజీ పనులు జరుగుతున్న సమయంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ దెబ్బతినడంతో సబ్‌స్టేషన్ గల్లీలో తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో మిషన్ భగీరథ విభాగానికి చెందిన మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని దెబ్బతిన్న పైప్‌లైన్‌ను తొలగించి కొత్త పైపును అమర్చడంతో కాలనీలో నీటి సరఫరా పునరుద్ధరించబడింది. ఈ సందర్భంగా ఒకటవ డివిజన్ ప్రజల నీటి సమస్యను తక్షణమే పరిష్కరించిన మున్సిపల్ అధికారులకు డివిజన్ ప్రజల తరఫున కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బండి సంజయ్‌పై విమర్శలు మానుకోవాలి

### బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి )**



కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై అనవసర విమర్శలు చేయడం తగదని, ఆయన గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్లా హరిశంకర్‌కు లేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఘాటుగా హెచ్చరించారు. శనివారం కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థాయికి మించి వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. బండి సంజయ్ ధర్మబద్ధంగా ప్రజాసేవ చేస్తున్నందుకే కరీంనగర్ ప్రజలు రెండుసార్లు ఎంపీగా ఆశీర్వదించారని తెలిపారు.జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి కుట్రలు చేసినా, బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ విజయం సాధించిందన్నారు. ముఖ్యంగా మహిళలకు రాజకీయంగా అవకాశాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, 19 మంది మహిళా కార్పొరేటర్ల విజయానికి బండి సంజయ్ కృషే కారణమని పేర్కొన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై పుస్తకాన్ని విడుదల చేశామని, విమర్శలు చేసే వారు ముందుగా ఆ పుస్తకం చదవాలని సూచించారు. స్మార్ట్ సిటీ నిధుల వినియోగంపై బీఆర్ఎస్ నేతలు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా నిధులు ఇచ్చినా, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ బండి సంజయ్ పనితీరును గుర్తించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా అవకాశం కల్పించారని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కోసం బండి సంజయ్ కట్టుబడి ఉన్నారని, ఇకపై ఆయనపై అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎన్నం ప్రకాష్, తాటి ప్రభావతి, గాజె శివరామ్, మేకల వెంకటేశ్, భూపతి రవీందర్, బండ రమణరెడ్డి, దేవసాని సరస్వతి, కర్రి అనిల్, కోలిపాక శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ ను ఆదర్శవంతమైన తీర్చిదిద్దడానికి కృషి చేస్తా..

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ నగరపాలక సంస్థలో 50వ డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చి, ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్ కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా శనివారం ఆ వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు. డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్, కమిషనర్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రోడ్లపైన చెత్తాచెదారాన్ని వేయవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని సూచించారు. ప్రజలందరికీ సహాయ సహకారాలతో, సూచనలతో డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నిరంతర కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.



## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్

**రామగిరి ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు ఎంతో ఉపయుక్తమని మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ఆర్జీ-3 జీఎం మధుసూదన్ లు పేర్కొన్నారు. శనివారం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ స్కూల్‌లో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలపై తమ సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ సందర్శకులను ఆకట్టుకోగా, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రశాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## చికిత్సకు 1 లక్ష ఎల్‌ఓసీ మంజూరు

**రామగిరి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలలోని చందనపూర్ గ్రామానికి చెందిన పేరాల సుకోపాల అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని సంప్రదించగా, స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. లక్ష ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ మేరకు మంత్రి ఆసుపత్రి సహాయకులు సుకోపాల కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

# గురుకుల పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన

**ముస్తాబాద్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల, ముస్తాబాద్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఘనంగా సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాస్త్ర సూత్రాలను ప్రతిబింబించే విధంగా అనేక సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. వారు రూపొందించిన నమూనాలు విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు, సృజనాత్మకత మరియు పరిశోధనా దృక్పథాన్ని స్పష్టంగా చూపించాయి. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, సాంకేతిక అభివృద్ధి, దైనందిన జీవితంలో శాస్త్ర వినియోగం వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సందర్శకులు ప్రతి ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి అందరినీ ఆకట్టుకుంది.